క్లుప్తంగా

బీజేపీ సభ్యత్వనమోదు ప్రారంభం



మక్తల్: మండలంలోని జక్లేర్‌లో బుధవారం బీజేపీ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదును బీజేపీ నాయకులు అందె బాబయ్య ప్రారంభించారు. ఈ మేరకు.. ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రతి కార్యకర్త ఇంటింటికీ తిరిగి అవగాహన కల్పించాలని కోరారు. కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ కర్ని స్వామి, బాల్‌రాం రెడ్డి, చిట్యాల లక్ష్మణ్, శ్రీకాంత్, సత్యనారాయణ, తిరుపతి, రామలింగం, రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్యశిబిరం



దామరగిద్ద: మండలంలోని సంజీవరాయ ఆలయ ఆవరణలో పతాంజలి యోగా సమితి ఆధ్వర్యంలో బుధవారం వైద్యశిబిరాన్ని నిర్వహించారు. ఈ మేరకు.. లయన్స్ క్లబ్ అధ్యక్షుడు భీమయ్యగౌడ్, పతాంజలి యోగా సమితి జిల్లా అధ్యక్షుడు అశోక్ మాట్లాడుతూ.. ఆరోగ్యమే మహాభాగ్యమని మనిషి ఆరోగ్యనియమాలను పాటిస్తు, యోగా వ్యాయమం వంటి వాటితో ముందుజాగ్రత్తలతో రోగాలు ధరిచేరకుండా సంపూర్ణ ఆరోగ్యంతో ఉండొచ్చన్నారు. అనంతరం 125మందికి పరీక్షలు నిర్వహించి మందులను అందజేశారు. కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ రఘుపతిరెడ్డి, వెంకటరమణ, ఆర్‌ఎంపీ వైద్యులు, యోగా సమితి, లయన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

ముగిసిన భవన నిర్మాణ కార్మికుల శిక్షణ



ఊట్కూర్: మండలంలోని కార్మిక శాఖ ఆధ్వర్యంలో వారంరోజులుగా కొనసాగుతున్న భవన నిర్మాణ కార్మికుల శిక్షణ బుధవారం ముగిసింది. ఈ మేరకు.. కో–ఆర్డినేటర్ వెంకటేష్ మేస్త్రిలకు భవనం కొలతలు తీసుకోవడం, సిమెంట్, ఇసుక, స్టీల్ వాడకం తదితర అంశాలపై అవగాహన కల్పించారు. నిర్మాణం చేపట్టె సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ప్రభుత్వం కార్మికులకు అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. కార్మక్రమంలో మేస్త్రీలు తొగటి నరేష్, నాగేష్, నారాయణ, శేఖర్, లక్ష్మారెడ్డి, కుమ్మరి లక్ష్మన్ పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత



మద్దూరు: తోటి స్నేహితుడు అనారోగ్యంతో బాధపడుతుంటే మిత్రులందరు కలిసి బుధవారం ఆర్థిక సహాయం అందజేశారు. మద్దూరుకు చెందిన 1992–93 పదోతరగతి బ్యాచ్‌కు చెందిన ఖైసర్ బాబ అనారోగ్యంతో కొన్నిరోజులుగా బాధపడుతున్నాడు. ఆర్థిక పరిస్థితి బాగా లేకపోవడంతో పూర్వ విద్యార్థులందరు కలిసి రూ.22 వేలు అందజేశారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు రాములు, మైనోద్దీన్, అరవింద్ పాల్గొన్నారు.

నిషేధిత గుట్కా పాకెట్ల పట్టివేత

నారాయణపేట రూరల్: జిల్లా కేంద్రం బాపునగర్ కాలనీలో శ్రీనివాస్‌కి చెందిన కిరాణా షాప్‌లో ప్రభుత్వ నిషేధిత గుట్కా పాకెట్ల నిల్వ ఉంచి ప్రజలకు అమ్ముతుండగా పక్కా సమాచారంతో టాస్క్ ఫోర్స్‌పోలీసులు దాడులు నిర్వహించి రూ.6120 విలువగల గుట్కా పాకెట్లను పట్టుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలించి శ్రీనివాస్‌పై కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ వెంకటేశ్వర్లు తెలిపారు. పోలీస్‌స్టేషన్ పరిధిలో అక్రమంగా ప్రభుత్వ నిషేధిత గుట్కా పాకెట్లను నిల్వ ఉంచిన, అమ్మిన, రవాణా చేసిన అట్టి వారిపై చట్ట ప్రకారం చర్యలుంటాయని హెచ్చరించారు.

పాఠశాలలో దీపావళి సంబరాలు

నారాయణపేట రూరల్: జిల్లా కేంద్రంలోని బుధవారం ఓ ప్రైవేట్ స్కూల్‌లో చిన్నారులకు ఆయా టీచర్లు దీపావళి సంబరాలు నిర్వహించారు. ఈ మేరకు.. లక్ష్మీదేవి చిత్రపటానికి పూజలు చేసి బాణాసంచా కాల్చారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ సాయిలీల, ప్రిన్సిపాల్ బాలప్ప టీచర్లు అమీనా, నర్సింహ, సుమ, శ్రావణి, మాధవి పాల్గొన్నారు.



మాగనూర్‌లో..



ధన్వాడలో ..



కృష్ణాలో అవగాహన కల్పిస్తున్న ఎంపీడీఓ

ఇంటింటి సర్వే పకడ్బందీగా చేపట్టాలి

ఊట్కూరు: ప్రభుత్వం చేపట్టినా సమగ్ర ఇంటింటి సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని ఎంపీడీఓ ధనుంజయ్యగౌడ్ అన్నారు. బుధవారం మధ్యాహ్నం స్థానిక ఐకేపీ భవనంలో సర్వే చేపడుతున్న సూపర్‌వైజర్లు, ఎమ్యూనేటర్లకు శిక్షణకు ఇచ్చారు. ఈమేరకు.. ఆయన మాట్లాడుతూ.. సామాజిక, ఆర్థిక, విద్యా, ఉపాధి, రాజకీయ, కులం తదితర అంశాలతో కూడిన సర్వేను ప్రభుత్వం చేపడుతుందని ఇంటింటికీ వెళ్లి పూర్తిస్థాయిలో సర్వే చేయాలని సూచించారు. సర్వే ప్రొఫార్మాలో ఉన్న అంశాలపై కో ఆర్డినేటర్‌లు శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో తహసీల్దార్ రవి, ఏఓ గణేష్‌రెడ్డి, ఏపీఎం నిర్మల, అంగన్‌వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

మద్దూరు: మండలంలోని స్థానిక రైతు వేదికలో బుధవారం ఎమ్యూనేటర్లకు శిక్షణ మండలస్థాయి అధికారులు ఇచ్చారు. ఈ మేరకు.. ఎంపీడీఓ నర్సింహారెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సమగ్ర కుటుంబ సర్వే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మండలంలోని 49 గ్రామ పంచాయతీలో 47మంది ఎమ్యూనేటర్లు, 15మంది సూపర్‌వైజర్లను నియమించామన్నారు. కార్యక్రమంలో మద్దూరు, కొత్తపల్లి తహసీల్దార్లు మహేష్‌గౌడ్, అనంద్‌కుమార్, ఎంపీఓ రామన్న పాల్గొన్నారు.

మాగనూర్: ప్రభుత్వం చేపట్టినా సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే ఏ విధంగా నిర్వహించాలనే దానిపై బుధవారం మండలంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఎన్యూమరేటర్లకు శిక్షణ మండలస్థాయి అధికారులు ఇచ్చారు. ఈ మేరకు.. ఎంపీడీఓ రైహ్మాతుద్దీన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ శిక్షణలో 51మంది ఎమ్యూనేటర్లను నియమించారు. సర్వే ప్రొఫార్మాలో ఉన్న అంశాలపై కో ఆర్డినేటర్ తిమ్మన్న శిక్షణ ఇచ్చారు.



ఊట్కూరులో ఎమ్యూనేటర్లకు శిక్షణ ఇస్తున్న అధికారులు

ధన్వాడ: మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో అన్నిశాఖల అధికారులు బీసీ కులగణనపై శిక్షణ నిర్వహించారు. వచ్చేనెల నుంచి ప్రారంభం కానున్న నేపథ్యంలో తప్పులు లేకుండా సర్వేను పూర్తి చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ సాయిప్రకాష్, తహసీల్దార్ సింధుజా తదితరులు పాల్గొన్నారు.

కృష్ణా: మండల కేంద్రంలోని స్థానిక రైతు వేదికలో బుధవారం తహసీల్దార్, ఎంపీడీఓ ఆధ్వర్యంలో సమగ్ర కుటుంబ శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ దయాకర్‌రెడ్డి మాట్లాడారు.. ప్రజల సమాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయం, కులం వంటి వివరాలను సర్వే ద్వారా సేకరించాలని సూచించారు. వివరాలు పూర్తి అయిన ఇంటికి స్టిక్కర్లను అతికించాలని తెలిపారు. కార్యక్రమంలో మండల అధికారులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

దామరగిద్ద: ప్రభుత్వ నిర్వహించనున్న కులగణన సర్వే నిర్వహించేందుకు ఎమ్యూనేటర్లకు బుధవారం శిక్షణ అందించారు. ఈమేరకు.. ఎంపీడీఓ సాయిలక్ష్మి, తహసీల్దార్ జయరాములు మాట్లాడుతూ.. సర్వేలో పొందుపరచాల్సిన వివరాలపై శిక్షణలో అందించే అంశాలను జాగ్రత్తగా నమోదుచేయాలని కోరారు. కార్యక్రమంలో వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు.

రైతులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం



లింగంపల్లిలో పత్తికొనుగోలు కేంద్రం ప్రారంభిస్తున్న మార్కెట్ చైర్మన్ సదాశివరెడ్డి

నారాయణపేట రూరల్: రైతన్నలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుందని మార్కెట్ కమిటీ చైర్మన్ రాంపురం సదాశివరెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని లింగంపల్లిలో భాగ్యలక్ష్మి మిల్‌లో పత్తి కొనుగోలు కేంద్రం, సింగారంలో వరికొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ రైతన్నలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుందని, వరి, పత్తి రైతులను ఇబ్బందులకు గురిచేయకుండా అవసరమైన మేరకు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు ఆదేశాలు ఇచ్చిందన్నారు. రైతులు సద్వినియోగం చేసుకోవాలని, ఎలాంటి ఇబ్బందులు లేకుండా కొనుగోలు చేసేందుకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పీఏసీఎస్ అధ్యక్షుడు నర్సింహారెడ్డి, కొనంగేరి హన్మంతు, అశోక్ కుమార్, అధికారులు, రైతులు పాల్గొన్నారు.

పోలీసు శాఖలో పని చేయడం అభినందనీయం



నారాయణపేట రూరల్ : ఆర్మ్‌డ్ రిజర్వ్ పోలీసు విభాగంలో పనిచేస్తున్న నిరంజన్ పదవీ విరమణ చేశారు. ఈ మేరకు.. జిల్లా పోలీసు కార్యాలయంలో బుధవారం ఏర్పాటుచేసిన సన్మాన సభలో అడిషనల్ ఎస్పీ ఎండీ రియాజ్ హాజరై ఆయనను సత్కరించి, పోలీసు శాఖకు అందించిన సేవలను కొనియాడారు. ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ అనేది సహజమని అన్నారు. ఆర్‌ఐ నర్సింహ, ఆర్‌ఎస్‌ఐ శివశంకర్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

వాల్‌పోస్టర్ విడుదల

నారాయణపేట రూరల్: మండలంలోని కొల్లంపల్లిలో వచ్చేనెల 7న సర్వ ధర్మ సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు సజ్జదా దర్గా పిఠాధిపతి సయ్యద్ షా జాలాల్ హుసేని తెలిపారు. దర్గాలో ఈ ఏడాది ఉర్సు సందర్భంగా ఆరోజు ఉదయం 11గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు ప్రత్యేక ప్రార్థనలు, అనంతరం 24వ సర్వ ధర్మ సమ్మేళనం నిర్వహించనున్నట్లు తెలిపారు. ముఖ్య అతిథులుగా అన్ని మతాలకు సంబంధించిన పీఠాధిపతులు, ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు హాజరై ప్రసంగిస్తారన్నారు. దీనికి జిల్లా ప్రజలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. అనంతరం సమ్మేళనానికి సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. కార్యక్రమంలో మహమ్మద్ షఫీ, న్యాయవాది సలీం, వడేప్ప, అబ్దుల్ ఖరీం, వెంకటయ్య, సుదర్శన్, పరుశరాం తదితరులు పాల్గొన్నారు.



వాల్ పోస్టర్ విడుదల చేస్తున్న నాయకులు

రాష్ట్రస్థాయి సైక్లింగ్ పోటీలకు ఎంపిక

మాగనూర్: రాష్ట్ర స్థాయి సైక్లింగ్ పోటీలకు మండలంలోని ఉజ్జెల్లికి చెందిన విద్యార్థిని భారతి ఎంపికైనట్లు రాష్ట్ర సైక్లింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి విశ్రాంత పీఈటి బి. గోపాలం తెలిపారు. ఈ మేరకు.. ఆయన మాట్లాడుతూ.. జిల్లా స్థాయి సైక్లింగ్ ఈ నెల 20న మక్తల్ మండలం గార్లపల్లిలో నిర్వహించిన పదికిలోమీటర్ల రోడ్డు స్పీడ్ సైక్లింగ్ పాల్గొని ప్రతిభ చాటారన్నారు. వచ్చేనెల నవంబర్ 4 నుంచి 6వరకు జనగాం జిల్లా కేంద్రంలో నిర్వహించే రాష్ట్రస్థాయి సైక్లింగ్ పోటీలలో పాల్గొంటారన్నారు. కార్యక్రమంలో ఉజ్జెల్లి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

సైక్లింగ్ పోటీలు ప్రారంభం

మక్తల్: పట్టణ శివారులోని జిల్లా సైక్లింగ్ అసోసియోషన్ ప్రధాన కార్యదర్శి విశ్రాంత పీఈటి బి. గోపాలం ఆధ్వర్యంలో బుధవారం సంగంబండ రోడ్డు వద్ద సైక్లింగ్ పోటీలను ప్రారంభించారు. ఈ మేరకు ఈ పోటీలో సంగంబండ గురుకుల పాఠశాల విద్యార్థులు పోటీల్లో పాల్గొన్నారు. పోటీల్లో దాదాపు పదికిలోమీటర్లు నిర్వహించిన రోడ్డు స్పీడ్ సైక్లింగ్ పోటీల్లో గెలుపొందారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ చంద్రకళ, పీఈటీలు శ్రీలత, వేదవతి, గోపాలం తదితరులు పాల్గొన్నారు.

కార్మికులకు ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలి

మాగనూర్: ప్రతి కార్మికుడుకి ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలని ప్రగతిశీల పంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బోయిన్‌పల్లి రాము డిమాండ్ చేశారు. బుధవారం కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ.. స్థానిక ఎంపీడీఓ రహ్మాతుద్దీన్‌కు కార్మికుల ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ.. గ్రామ పంచాయతీ కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, పెండింగ్ జీతాలు వెంటనే విడుదల చేయాలన్నారు. ముఖ్యంగా సెలవుతో కూడిన వేతనం ఇవ్వాలని, వేతనంతో కూడిన ప్రసుతి సెలవులు ఇవ్వాలని కోరారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినపత్రాన్ని ఎంపీడీఓకు అందజేశారు. కార్యక్రమంలో నాయకులు బోయిన్‌పల్లి రాము, ఏజీ బుటో, తాయప్ప, కొండన్న, అశోక్, అశప్ప, కిష్టప్ప, రాకేష్ పాల్గొన్నారు.



ఎంపీడీఓకు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

ప్రజలు హక్కులపై అవగాహన కలిగి ఉండాలి



బైరంకొండలో మాట్లాడుతున్న ఏఎస్‌ఐ ఆంజనేయులు



మాగనూర్‌లో అవగాహన కల్పిస్తున్న పోలీసు అధికారులు

నారాయణపేట రూరల్ : ప్రజలు హక్కులపై అవగాహన కలిగి ఉండాలని ఏఎస్‌ఐ ఆంజనేయులు అన్నారు. ప్రతి నెల ఆఖరిరోజు జిల్లాలో సివిల్‌రైట్స్ డే నిర్వహించాలనే ఆదేశాలతో మండలంలోని బైరంకొండలో బుధవారం కార్యక్రమం చేపట్టారు. ఈమేరకు పోలీసులు, రెవెన్యూ అధికారులతో కలిసి ఆ గ్రామానికి వెళ్లి ప్రజలను చైతన్య పరిచారు. ఈ మేరకు వివిధ శాఖల అధికారులు, పోలీసులు పాల్గొని మాట్లాడారు.. ప్రతీ పౌరుడికి సమానత్వం, స్వేచ్ఛగా జీవించే అవకాశాన్ని రాజ్యాంగం కల్పించిందన్నారు. బీద, ధనిక తేడా లేకుండా అందరు సమానంగా సేవలను పొందవచ్చని చెప్పారు. ప్రార్థనా మందిరాలు, ఆస్పత్రులు, ఇతర వ్యాపార కేంద్రాల్లో ఎక్కడైన సమానంగా చూడకపోతే చట్టపరమైన చర్యలు ఉంటాయన్నారు. ఆయా కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు, పోలీసులు పాల్గొన్నారు.

మాగనూర్: మండల పరిధిలోని తళంకేరి పంచాయతీ ఆవరణలో బుధవారం పోలీసులు, రెవెన్యూ అధికారులు సివిల్ రైటర్స్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ మేరకు.. గ్రామాల్లో గ్రామపెద్దలు, యువకులకు తమ యొక్క హక్కుల గురించి వివరించారు. సమాజంలో ఏలాంటి మూఢనమ్మకాలు లేకుండా కుల, మత, వర్గ భేదాలు లేకుండా అందరూ సమానమే అన్నారు. ప్రతి ఒక్కరూ కలిసిమెలిసి భిన్నత్వంలో ఏకత్వంగా జీవించాలని సూచించారు. గ్రామాల్లో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులున్న ఉన్నతాధికారుల దృష్టికి తేవాలని సూచించారు. కార్యక్రమంలో రెవెన్యూ ఆర్‌ఐ శ్రీశైలం, ఏఎస్‌ఐ మన్నన్ పాల్గొన్నారు.

అప్రమత్తతే అసలు మందు

మాగనూర్: ఎయిడ్స్ ప్రాణాంతకమైన మహమ్మారి, మందులేని ఈ మాయరోగమని నివారణ ఒక్కటే మార్గమని పీహెచ్‌సీ డాక్టర్ నాగజ్యోతి అన్నారు. బుధవారం ఎయిడ్స్ అవగాహన నిర్వహించారు. ఈ ఆమె మాట్లాడుతూ.. సమాజ భాగస్వామ్యంతో ఎయిడ్స్ వ్యాధిని నిర్మూలించవచ్చని అన్నారు. అవగాహన లోపం మూలంగా అనేక మంది ప్రాణాలు కోల్పోవాల్సి వస్తుందన్నారు. ఈ క్రమంలోనే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టిన అవగాహన కార్యక్రమాలు, సామాజిక చైతన్యంతో రానురానూ ఎయిడ్స్ రోగుల సంఖ్య తగ్గుతూ వస్తుందన్నారు. కార్యక్రమంలో ఏఎన్‌ఎంలు సుధారాణి, ల్యాబ్ టెక్నిషియన్ రాఘవేంద్ర, ఆశా కార్యకర్తలు కృష్ణవేణి, అనంతమ్మ పాల్గొన్నారు.

మక్తల్: పట్టణంలో బస్టాండ్ ప్రాంతంలో ఎయిడ్స్‌నివారణపై డాక్టర్ విరోజా ప్రజలకు అవగాహన నిర్వహించారు. ఈ మేరకు ఆమె మాట్లాడారు.. హెచ్ఐవీ నివారణపై తగిన జాగ్రత్తలు తీసుకుని, పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో డాక్టర్ హబీబ్, వెంకటేశ్వరమ్మ, సుజాత, కనకప్ప, నవనత, లింగన్న, పద్మజా, సత్యమ్మ పాల్గొన్నారు.



మాగనూర్‌లో ఎయిడ్స్ నివారణపై అవగాహన కల్పిస్తున్న వైద్యసిబ్బంది

చెరువులో పడిన వ్యక్తిని కాపాడిన యువకులు

ధన్వాడ: మండలంలోని స్థానిక పెద్ద చెరువులో పడి ఓ వ్యక్తి ప్రాణపాయంతో కొట్టుమిట్టాడుతున్న వ్యక్తిని కాపాడిన వైనం బుధవారం మండలంలో చోటుచేసుకుంది. వివరాలిలా.. మండలంలోని పెద్దచెరువుల్లో సొప్ప చెట్లును పట్టుకుని ఉన్న మతిస్థిమితం లేని వ్యక్తిని స్థానిక యువకులు కాపాడారు. మతిస్థిమితం సరిగ్గా లేకపోవడంతో అతడిని స్థానిక పోలీసులకు అప్పగించారు.

ఘనంగా బీఆర్ఎస్ సంబరాలు



మక్తల్‌లో బాణాసంచా కాలుస్తున్న బీఆర్ఎస్ నాయకులు

మక్తల్: కాంగ్రెస్ ప్రభుత్వం విద్యుత్ చార్జీల భారాన్ని ప్రజలపై మోపాలనే ప్రయత్నాన్ని విరమించుకోవడంతో బీఆర్ఎస్ నాయకులు హర్షం వ్యక్తం చేస్తు బుధవారం పట్టణంలోని బీఆర్ఎస్ విజయోత్సవ సంబరాలు నిర్వహించారు. నాయకుడు రాజుల ఆశిరెడ్డి, మొగులప్ప, రాములు, ఎల్లారెడ్డి, సత్యనారాయణ శ్రీనివాస్‌గౌడ్ పాల్గొన్నారు.

మరికల్: ప్రభుత్వం విద్యుత్ చార్జీలు పెంచాలనే ఆలోచనలో చేయడంతో బీఆర్ఎస్ పార్టీ ఉద్యమాలకు వెనక్కి తగ్గిన ప్రభుత్వంపై బీఆర్ఎస్ విజయం బీఆర్ఎస్ మండల నాయకులు తిరుపతయ్య, కృష్ణారెడ్డి అన్నారు. రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు మండలంలోని చౌరస్తాలో బాణాసంచా కాల్చి సంబరాలను చేసుకున్నారు. కృష్ణారెడ్డి, బసంత్, రాజేందర్‌గౌడ్, శ్రీను, రామస్వామి, శేఖర్, నారాయణ పాల్గొన్నారు.

ధన్వాడ: ప్రభుత్వంపై రూ.18వేల కోట్ల బిల్లులను రద్దు చేయించి పేద ప్రజలపై పడకుండా అడ్డుకోవడంతో హర్షం వ్యక్తం చేస్తు మండలంలోని సంబరాలు నిర్వహించారు. ప్రధాన రోడ్డుపై బాణాసంచా కాల్చి మిఠాయిలు పంపిణీ చేశారు. నారాయణ రెడ్డి, శ్రీనివాసులు, మాదవరెడ్డి, నర్సింహులు, పూజారి వెంకటస్వామి, మురళీధర్‌రెడ్డి, మల్లేష్ గౌడ్, సునీల్‌రెడ్డి, శ్రీనివాస్, పాల్గొన్నారు.



ధన్వాడలో..



మరికల్‌లో..

మద్దూరు: తెలంగాణ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారంటీలు అమలు చేసే వరకు బీఆర్ఎస్ ప్రజల పక్షాన పోరాటం చేస్తుందని పార్టీ మండల అధ్యక్షుడు గోపాల్ తెలిపారు. బుధవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రజలపై ఈఆర్‌సీ విద్యుత్ బిల్లులు రూ. 18వేల భారం పడేవిధంగా కాంగ్రెస్ ఆలోచిస్తే దాని విరమింపజేయడానికి బీఆర్ఎస్ ఉద్యమించిదని గుర్తుచేశారు. జగదీశ్వర్, చంద్రశేఖర్, విజయభాస్కర్‌రెడ్డి, రాములు, కృష్ణ, ఫీర్‌అహ్మద్ పాల్గొన్నారు.

10న బొడ్రాయి వేడుకలు

కృష్ణా: మండల కేంద్రంలో వచ్చేనెల 10న గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేయనున్నా (బొడ్రాయి) ఉత్సవాలను వైభవంగా నిర్వహించనున్నట్లు మాజీ సర్పంచ్ అమర్‌కుమార్ దీక్షిత్, మహాదేవ్ తెలిపారు. బుధవారం వారు విలేకరులతో మాట్లాడుతూ.. ఈ ఉత్సవాలకు నేరడగం, రాయచూర్, హిందుపూర్‌కు చెందిన పీఠాధిపతులు హాజరవుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆయా గ్రామస్తులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

మద్దతు ధరతో కొనుగోలు చేయాలి

మద్దూరు: రైతులు పండించిన పంటలన్నింటికీ మద్దతు ధరలు ప్రకటించి ప్రభుత్వం బోనస్ ఇచ్చి కొనుగోలు చేయాలని కోరుతూ.. బుధవారం అఖిలభారత రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆ సంఘం నాయకులు ధర్నా చేపట్టారు. స్వామినాథన్ కమిషన్ సూచనలు ప్రకారం రైతులు పండించిన పంటకు మద్దతు ధర ఇస్తూ, రెండు సీజన్‌లో వేయని రైతు భరోసాను ఏకరాకు రూ. 15వేలు వెంటనే రైతుల ఖాతాలో జమచేయాలని రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి. రాము డిమాండ్ చేశారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రం తహసీల్దార్ మహేష్‌గౌడ్‌కు అందజేశారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు కొండా నర్సింహులు, నాయకులు చెన్నారెడ్డి, వెంకట్‌రాములు, నర్సింహులు, రాములు, గౌస్ పాల్గొన్నారు.



ఊట్కూరులో వినతిపత్రం ఇస్తున్న నాయకులు

తహసీల్దార్‌కు వినతి

ఊట్కూరు: రైతులు పండించిన పంటలన్నింటిని ప్రభుత్వం కనీస మద్దతు ధర నిర్ణయించి కొనుగోలు చేయాలని బుధవారం ఏఐపీకేఎస్ ఆధ్వర్యంలో తహసీల్దార్ రవికి వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు చంద్ర, అంజప్ప, బాపు, కొర్ల నర్సింహులు, బాలు, రాము తదితరులు పాల్గొన్నారు.

వరిధాన్యం కొనుగోలు చేయాలి

మాగనూర్: మండలంలోని కొల్పూర్ గ్రామ రైతులు తమ వరి కోతలు మొదలై 20రోజులు దాటుతున్న నేటికి గ్రామం వరి ధాన్యం కొనుగోలు కోసం అధికారులు రావడం లేదని అగ్రహం వ్యక్తం చేస్తు నిరసన కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో పోతుల రఘు, కిష్టప్ప, కృష్ణయ్య, లింగారెడ్డి, అంజప్ప, నర్సింహ, సాయప్ప, గణేష్ పాల్గొన్నారు.



ధన్వాడలో..

ధన్వాడ: ఏఐపీకేఎస్ ఆధ్వర్యంలో రైతులు స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తంచేశారు. ఈ మేరకు.. తహసీల్దార్ సింధుజాకు వినతి పత్రం అందజేశారు. రైతులు పండించిన అన్నిపంటలను ప్రభుత్వం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు రాజు, టిరప్ప, రాములు, ఆంజనేయులు, గోపాల్, రవి, నర్సింహులు, గణేష్, మున్నా, బాలు తదితరులు పాల్గొన్నారు.